RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

| తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | మంగళవారం | 13.8.2024 |
|---|---|---|---|
| సంపుటి : 1 | సంచిక : 344 | పేజీలు : 4 | వెల : రూ. 5/- |


## పూజా ఖేద్కర్‌కు ఢిల్లీ హైకోర్టులో ఉపశమనం

- అరెస్ట్ చేయకుండా స్టే విధించిన కోర్టు

న్యూఢిల్లీ, (ప్రభాత సూర్యుడు) : నకిలీ ధృవపత్రాలతో ఐఏఎస్ ఉద్యోగం పొందిందన్న ఆరోపణ ఎదుర్కొంటున్న పూజా ఖేద్కర్‌కు ఢిల్లీ హైకోర్టు నుంచి ఉపశమనం లభించింది. ఆమె అరెస్టుపై స్టే ఇచ్చింది. సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో నకిలీ ధృవపత్రాలతో ఉత్తీర్ణత సాధించిందన్న ఆరోపణపై ఢిల్లీ పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. కాగా ముందస్తు బెయిలు కోరుతూ పూజా ఖేద్కర్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఆమె అరెస్టుపై ఆగస్టు 21 వరకు స్టే ఇచ్చింది కోర్టు. అంతేకాక ఊరట ఇవ్వడాన్ని నిరాకరించిన ట్రయల్ కోర్టు తీర్పును తప్పుపట్టింది. ఇదివరలో పూజా ఖేద్కర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా ఆ పిటిషన్‌ను పటియాలా హౌజ్ కోర్టు కొట్టివేసింది. దాంతో ఆమె హైకోర్టును ఆశ్రయించారు.

# పంద్రాగస్ట్ వేడుకలకు
# గోల్కొండకోట ముస్తాబు

- ఏర్పాట్లను పరిశీలించిన సిఎస్ శాంతికుమారి
- 15న తొలిసారి జెండా ఎగురేయనున్న సిఎం రేవంత్



హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు) : రేవంత్ రెడ్డి పంద్రాగస్టు వేడుకలను గోల్కొండ కోటపైనే ప్రారంభిస్తారు. సీఎం హోదాలో ఆయన తొలిసారి గోల్కొండపై త్రివర్ణ పతాకం ఎగురవేయనున్నారు. అనంతరం అక్కడి నుంచి రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. తెలంగాణ ఆవిర్భావం నుంచి 2023 స్వాతంత్య్ర వేడుకల వరకు మాజీ సీఎం కేసీఆరే గోల్కొండపై జెండా ఎగురవేసేవారు. కాగా.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తొలిసారి జెండా పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యమంత్రి 8 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి

మిగతా 2లో...



## వరుసగా 11వ సారి ప్రధానిగా మోదీ

న్యూఢిల్లీ, (ప్రభాత సూర్యుడు) : భారత ప్రధానిగా ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోదీ ఇటీవల బాధ్యతలు చేపట్టారు. దీంతో వరుసగా మూడు సార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ రికార్డును ప్రధాని మోదీ సమం చేశారు.

మిగతా 2లో...



## కోల్‌కతాలో వైద్యురాలి హత్యాచారం


– తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ నేత కెటిఆర్

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు) : కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో 31 ఏండ్ల ట్రైనీ డాక్టర్‌పై ఆస్పత్రి ప్రాంగణంలో హత్యాచారం జరిగినట్లు ఆరోపణలు రావడం దిగ్భ్రాంతిని కలిగించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితురాలి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులకు సానుభూతి తెలిపారు. ఇది భరించాల్సిన అంశం కాదని, మరీ ఇంత క్రూరత్వానికి ఒడిగట్టిన వారెవరినీ వదిలిపెట్టకూడదని ఎక్స్ వేదిగా డిమాండ్ చేశారు.మమతా బెనర్జీ ప్రభుత్వం నేరస్తుడిని పట్టుకోవడంతోపాటు బాధితులకు న్యాయం చేస్తుందని విశ్వసిస్తున్నానని చెప్పారు. ఈ ఘటనపై నిరసన తెలుపుతున్న వైద్యులకు సంఘీభావం ప్రకటించారు. దవాఖానలో వైద్యులు సురక్షితంగా ఉండలేకపోతే, మన ఆడపిల్లలు ఎక్కడైనా క్షేమంగా ఉంటారా అని ప్రశ్నించారు. కాగా, కోల్‌కతాలో ఆర్జీ కర్ కాలేజీలో 28 ఏండ్ల

మిగతా 2లో...

## కెసిఆర్ సంకల్పంతోనే సీతారామ పూర్తి

- కాంగ్రెస్ 7 నెలల్లోనే ప్రాజెక్ట్ పూర్తి చేసినట్లు బిల్డప్
- మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు



హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు) : సీతారామ ఎత్తిపోతల పథకం కేసీఆర్‌కు ఇష్టమైన ప్రాజెక్టు అని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం జిల్లాకు కరవు బాధలు తీర్చాలని సీతారామ ప్రాజెక్టు కోసం సంకల్పం చేసింది కేసీఆర్ అని అన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా దాన్ని నిర్మించాలను కున్నారని చెప్పారు. '8 నెలల్లో సీతారామ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందా? కాంగ్రెస్ నేతలు పరాన్న జీవులుగా ప్రవర్తిస్తున్నారు. వారి ప్రవర్తనతో ప్రజలు నవ్వుకుంటున్నారు. ఖమ్మం జిల్లాలో మంత్రులు పోటీపడి పర్యటనలు చేస్తున్నారు. మేము ఇచ్చిన ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని చెప్పుకొంటు న్నారు. మేము చేసిన ప్రతి మంచి పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని చెప్పుకొంటున్నారు. కేసీఆర్ కాకుండా సీతారామ ప్రాజెక్టును వేరేవారు రూపకల్పన చేసి ఉంటే అంత బాగా ఉండేదా? కాంగ్రెస్ పాలనలో ఖమ్మం జిల్లాకు చుక్క నీరు కూడా ఇవ్వలేదు. కానీ, కేసీఆర్ ఈ జిల్లాలో రెండు పంటలు పండే విధంగా ప్రాజెక్టు రూపకల్పన చేశారు. వందేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఆలోచన చేశారు. 8 ప్యాకేజీల్లో 5 భారాస ప్రభుత్వం చేసిందే. మరో 3 ప్యాకేజీల్లో 80 శాతం పనులు మేమే పూర్తి చేశాం' అని హరీశ్‌రావు తెలిపారు.

## రాజ్ తరుణ్- లావణ్య కేసులో బిగ్ అప్డేట్

## కీలక వ్యక్తి అరెస్ట్




హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు) : తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించిన టాలీవుడ్ హీరో

2 లో

## సుప్రీంలో కవితకు దక్కని ఊరట



- మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ
- ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ
- విచారణ ఆగస్ట్ 20కి వాయిదా వేసిన దర్మాసనం

న్యూఢిల్లీ, (ప్రభాత సూర్యుడు) : సుప్రీంకోర్టులో కవితకు ఊరట దక్కలేదు. ఆమెకు మధ్యతంర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం

2 లో



## హిందువులకు కమాపణ చెప్పిన బంగ్లాదేశ్ హోం మంత్రి

ఢాకా, (ప్రభాత సూర్యుడు) : బంగ్లాదేశ్‌లో చెలరేగిన అల్లర్లు, హింసాకాండలో హిందువులకు తగినంత భద్రత కల్పించలేక పోవడంపై ఆ దేశ హోం మంత్రి షెకావత్ హుస్సేన్ క్షమాపణ చెప్పారు. హిందూ మైనారిటీని రక్షించే బాధ్యత మెజారిటీ ముస్లింలపై ఉందని అన్నారు. మునుముందు హిందువుల భద్రతకు, పరిస్థితులను మెరుగుపరచేందుకు తాము భరోసాగా నిలుస్తామని చెప్పారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం అధికారంలోకి ఉన్న మధ్యంతర ప్రభుత్వానికి షేక్ హసీనా సారథ్యంలోని అవామీ లీగ్ పార్టీని నిషేధించే ఆలోచన ఏదీ లేదని షెకావత్ తెలిపారు. బంగ్లాదేశ్‌కు ఆ పార్టీ ఎంతో చేసిందని, ఆ విషయా న్ని తాము గుర్తించామని తెలిపారు. సమయం వచ్చినప్పుడు వారు కూడా ఎన్నికల్లో పోటీ చేయవచ్చని చెప్పారు.

పోలీసు సమ్మె విరమణ

కాగా, పలు డిమాండ్లపై సమ్మెకు దిగిన బంగ్లా పోలీసులు ఎట్టకేలకు సమ్మె ఉపసంహరణకు

మిగతా 2 లో

## మెడికో హంతకులను వదిలేది లేదు



- ఎంతటి వారున్నా శిక్షించి తీరుతాం
- అవసరమైతే కేసు సిబిఐకి అప్పగిస్తా
- కుటుంబ సభ్యులను పరామర్శించిన సిఎం మమత

కోల్‌కతా, (ప్రభాత సూర్యుడు) : పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ మెడికో మర్డర్ పై ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ స్పందించారు. సోమవారం ఉదయం మృతురాలి ఇంటికెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించిన మమత.. కేసును వారం రోజుల్లో పరిష్కరిస్తామని చెప్పారు. ఆగస్టు 18 నాటికి పోలీసులు దర్యాప్తు పూర్తి చేయకపోతే సీబీఐకి అప్పగిస్తామని తెలిపారు. కేసులో ఎంతమంది నింది తులున్నా.. వారందరినీ ఆదివారంలోగా అరెస్ట్ చేస్తామన్నారు. ఈ కేసు విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రతి పక్షా ల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఆమె పోలీసులకు డెడ్ లైన్ విధించారు. మరో వైపు మెడికో మర్డర్ పై ఆందోళనలు మరింత ఉధృతమవుతున్నాయి. ఖీఉ కర్ హాస్పిటల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సందీప్ ఘోష్ తన పోస్టుకు రిజైన్ చేశారు. అటు దేశ వ్యాప్తంగా పలు రకాల వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రకటించింది. హాస్పిటల్స్ జూనియర్ డాక్టర్ల భద్రతకు కేంద్రం ప్రోటోకాల్ రిలీజ్ చేయాలని ఫోర్డా డిమాండ్ చేసింది. అటు బాధిత కుటుంబానికి పరిహారం చెల్లించాలని ఫోర్డా స్పష్టం చేసింది.

# సంపాదకీయం

## యువతరాన్ని భ్రమల వాతావరణంలోకి నెడుతున్నారు

మూడు ప్రశ్నలు

యువ రచయితలపై సాహితీ పెద్దలు చాదస్తాన్ని రుద్దుతు న్నారు అన్న అర్థంలో ఈమధ్య మీరు ఫేస్‌బుక్‌లో ఒక పోస్ట్ రాశారు. ఏమిటి మీ దృష్టిలో ఈ చాదస్తం?

ఆ మాట అనటానికి కారణం వాళ్లింకా 50,- 60ల్లోనే బతుకుతున్నారని నాకనిపించటం. ఎందుకంటే- మొదటగా వాళ్ళ కాలంలో శ్రీశ్రీ, చలం, బుచ్చిబాబు వంటి రచయితలు గొప్ప రచయితలుగా పేరు సంపాదించేశారు. వాళ్ళ టైమ్‌కి అందరి నోళ్లలో నానుతూ ఉన్నారు. దానివల్ల ఇప్పటి పెద్దవాళ్ళు అయిన అప్పటి పిల్లలు వాళ్ళనే చదివి తరించి వాళ్ళ జాడ్యం లోనే ఉన్నారు. ఆ జాడ్యం అంటువ్యాధిలా ఇప్పటి తరానికి కూడా అందిస్తున్నారు.

ఇప్పటి తరం ముఖ్యంగా ఎదుర్కొంటున్న విమర్శల్లో ఒకటి వాళ్ళు గత సాహిత్యాన్ని చదవటం లేదూ అన్నది. కానీ ఇప్పటి తరం ఏ గత సాహిత్యాన్ని చదవటం లేదనీ వీళ్ళ బాధ? వీళ్ళు ఎవరినైతే ఆరాధించారో వాళ్ళని ఈ తరం ఆరాధించటం లేదని. తర తరానికి సాహిత్య పద్ధతులు మారతాయి. ఆలోచనలు మారతాయి. వీళ్ళ మనసులో ఉన్న అసలు ఉద్దేశం ఏమిటంటే వీళ్ళ పుస్తకాలు చదివి, వీళ్ళని గురువులుగా భావించాలి అని. ఇంకప్పుడు సాహిత్యం మిగలదు. గురు శిష్యుల కోలాటం మాత్రమే ఉంటుంది. కొత్త తరం విమర్శ తీసుకోదూ అనే ఇంకో మాటను వింటూ ఉంటా. అసలు ముందు ఈ మాట వాడేవాళ్లు విమర్శ తీసుకుంటే కదా కొత్త తరం తీసుకునేదీ లేనిదీ!

ఇంకో సమస్య శైలీ, శిల్పం అనేవాటి గురించి. ఈ శైలీ, శిల్పం అంటే ఏమిటి? వల్లంపాటి కథాశిల్పం పుస్తకాన్ని ఫాలో కావటమా? లేకపోతే కథలు ఎలా రాస్తారనే ఇతర విశ్లేషణా పుస్తకాలని ఫాలో కావటమా? నేను ఇల్యా ఎహ్రెన్‌బర్గ్ రాసిన 'రచయితా- శిల్పమూ' అనే పుస్తకమూ, రాల్ఫ్ ఫాక్స్ రాసిన 'నవల - ప్రజలు' అనే పుస్తకాలు చదివాను. అందులో రష్యన్, యూరోపియన్ సాహిత్యం గురించి మంచి విమర్శ ఉంటుంది. ఇవి కదా మనం మాట్లాడాల్సింది.

"వీళ్ళ పుస్తకాలు చదివి వీళ్ళను గురువులుగా భావించలన్న" ఉద్దేశం... ఇలాంటి వాతావరణం నిజంగా ఉన్నదా?

ఉన్నది. వివిధ ప్రాంతాల నుంచి, వివిధ కులాల నుంచి కొత్తగా రచయితలు రావటం మనం చూస్తున్నాం. అయితే ఇప్పుడు ఉన్న మన వాతావరణం వాళ్ళకి తప్పుడు అభిప్రాయాలను ఎక్కిస్తున్నది: -'యువ పురస్కారం', లేకపోతే ఏదైనా అవార్డు, లేదా పెద్ద సంకలనాలలో రచన రావటం... ఇవే ముఖ్యమైన విషయాలన్న భ్రమ కల్పిస్తున్నది. కొత్త తరం ఇలాంటి వాటికి స్టక్ అయిపోయి- వీటిని పొందాలంటే ఎవరో ఒకరి ఆశ్రయం కావాలి కాబట్టి, అందుకోసం అప్పటికే సాహిత్యంలో స్థిరపడినవాళ్ళ దగ్గరకు వెళ్తున్నారు. వారేమో ప్రోత్సహిస్తున్నాం అన్న పేరుతో కొత్తగా రచన చేస్తున్నవారిని వాళ్ళ భజనపరులుగా మార్చుకుంటున్నారు. అందరూ ఇలా చేయకపోవచ్చు. కానీ జరుగుతున్నది ఇదే. పెద్దవాళ్ళకి వాళ్ళ రచనలు చదివి పొగిడేవాళ్ళు కావాలి. ఈ కాలంలో అంత తీరిక ఎవరికుంది. అందుకని గ్రామ్ ఫోన్ రికార్డు లాంటి కొత్త తరం కావాలి. నేనేం అనుకుంటానంటే- రచయిత మొదట స్వతంత్రుడు అయ్యాక సాహిత్యం రాయాలి.

శిల్పం, శైలి... వీటిపై మీ మాటల్లో వ్యతిరేకత ఎందుకు వ్యక్తమవుతుంది?

ఒక రచన గురించి మాట్లాడుతూ ఉన్నప్పుడు ఏ కొలతల్లో పాత్ర చిత్రీకరణ ఉండాలి, ఏ కొలతల్లో వాతావరణ చిత్రణ ఉండాలి అన్నట్లు శైలీ శిల్పాల గురించి ప్రస్తావిస్తేనే నాకు నచ్చదు. మనమేమన్నా తూనికరాళ్లతో వ్యాపారం చేస్తున్నామా? ఈ శైలి, శిల్పం అనే వాటిని అర్థం చేసుకోవటానికి చాలా పుస్తకాలు చదివాను. కానీ అదేదో మిథ్‌లాగా నాకిప్పటికీ వీటి వ్యవహారం బోధపడలేదు.

నిజానికి కథ రాస్తున్నప్పుడు రచయిత మనసులో తను ఏ విషయం గురించి రాస్తున్నారో స్పష్టత ఉంటే చాలు. అది లేనప్పుడే ఈ గందరగోళం అంతా ఏర్పడుతుంది. నేనో వ్యక్తి గురించి రాసేటప్పుడు అతని జీవితం మొత్తం నాకు తెలిసిందై ఉండాలి. కాసేపు ఉండే పాత్రయినా... జీవితం నా చేతిలో ఉన్నాక కథ ఎలా ఏర్పడుతుందో తెలీకుండా ఉంటుందా!? శైలి, శిల్పం అనేవి పరిశోధక విద్యార్థులకీ, కథలు ఎలా రాయాలో నేర్పించాలి అనుకునేవాళ్లకీ అవసరం. రచయితకు కాదు.

## హిందువులకు కమాపణ చెప్పిన బంగ్లాదేశ్ హెూం మంత్రి

అంగీకరించారు. తాత్కాలిక ప్రభుత్వ హెూం వ్యవహారాల అడ్వయిజర్ హుస్సేన్‌తో ఆదివారంనాడు సమావేశమైన అనంతరం సమ్మె విరమిస్తున్నట్టు వారు ప్రకటించారు. 11 డిమాండ్లలో మెజారిటీ డిమాండ్ల పరిష్కారానికి హామీ లభించినట్టు పోలీసులు ధ్రువీకరించారు. దీంతో నిరసనలకు దిగిన నాన్-క్యాడర్ పోలీసు అధికారులు సోమవారం నుంచి విధులకు హాజరవుతున్నారు.

## పంద్రాగస్ట్ వేడుకలకు గోల్కొండకోట ముస్తాబు

ఫలాలు వివరిస్తూనే.. గత బీఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలను ఎత్తిచూపుతూ ప్రసంగం సాగనుంది. ముఖ్యమంత్రి సహా, ప్రముఖులు గోల్కొండ కోటకు తరలిరానుండటంతో ఏర్పాట్లను సీఎస్ శాంతకుమారి సోమవారం పరిశీలించారు. అమెరికా పర్యటన ముగించుకుని వచ్చి గోల్కొండలో ఏర్పాట్లను ఆమె పర్యవేక్షించారు. వర్షం కురిస్తే.. వేడుకలకు హాజరయ్యేవారు తడవకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. వీఐపీలు రానున్న నేపథ్యంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా బందోబస్తు, ట్రాఫిక్ ఏర్పాట్లు, పార్కింగ్ పై దృష్టి సారించాలని పోలీసులను ఆమె ఆదేశించారు. కాగా.. ఈ స్వాతంత్ర్య వేడుకల్లో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఓ వైపు సీఎస్ ఆదేశాలతో అధికారులు పరుగులు పెడుతుంటే.. అదే స్థాయిలో గోల్కొండ కోట ముస్తాబవుతోంది. ఏటా రాష్ట్ర ప్రభుత్వం గోల్కొండలో స్వాతంత్య దినోత్సవాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. జెండా వందనం చేసేందుకు ముఖ్యమంత్రి, మంత్రులు రానున్న నేపథ్యంలో అనేక భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రముఖుల ముందు నిర్వహించే పరేడ్‌కి సంబంధించి రిహార్సల్స్ కూడా జరుగుతున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు, ఈ పరేడ్ స్వాతంత్య్ర వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

## సుప్రీంలో కవితకు దక్కని ఊరట

తిరస్కరించింది. ఆమె బెయిల్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది. కవిత పిటిషన్‌పై సుప్రీంకోర్టు పెద్ద ట్విస్ట్ ఇచ్చింది. ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. స్పందన తెలియజేయాలని కేంద్ర ఏజెన్సీలను కోర్టు కోరింది. తదుపరి విచారణను ఆగస్టు 20కి వాయిదా వేసింది. మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. ఈ కేసుపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ విశ్వనాథ్ ధర్మాసనం విచారణ జరిపింది.సీబీఐ, ఈడీ కేసులలో బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు తీర్పును కవిత సవాల్ చేశారు. మార్చి 15న కవితను ఈడీ అరెస్టు చేయగా.. ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. ఇక కవిత తరుఫున న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. 5 నెలల నుంచి ఆమె జైల్లో ఉన్నారు. 463 మంది సాక్షులను విచారించామని ధర్మాసనం పేర్కొంది. కాగా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తిహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్‌పై ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే కవితకు ట్రయల్ కోర్టు, ఢిల్లీ హై కోర్టు బెయిల్ నిరాకరించాయి. దీంతో ఆమె ఆశలన్నీ సుప్రీంకోర్టు పైనే పెట్టుకున్నారు. ఇవాళ తనకు బెయిల్ వస్తుందని ఆమె భావించినట్టు సమాచారం. తనపై ఈడీ, సీబీఐలు నమోదు చేసిన కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత ఈ నెల 8న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనకు బెయిల్ ఇవ్వడానికి నిరాకరిస్తూ ఢిల్లీ హైకోర్టు జూలై 1న ఇచ్చిన తీర్పును సవాల్ చేశారు. సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్(క్రిమినల్) దాఖలు చేశారు. అక్కడ కూడా వాయిదా పడింది. ఇక బెయిల్ కోసం మరో వారం పాటు కవిత వేచిచూ?డాల్సిన పరిస్థితి నెలకొంది. అప్పుడైనా బెయిల్ వస్తుందో రాదో వేచిచూడాల్సి ఉంది. ప్రస్తుతం కవిత తీహార్ జైల్లో ఉన్నారు. ఆమెను బయటకు తీసుకొచ్చేందుకు ఆమె కుటుంబం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే ఆమె సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఇటీవలే ఢిల్లీకి వెళ్లారు. ఆ సమయంలో వారిద్దరూ కవితకు బెయిల్ అంశంపై చర్చించారని జోరుగా ప్రచారం సాగింది. ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ కోర్టులో నిరాశే ఎదురవ్వడం గమనార్హం.ఢిల్లీ హైకోర్టులో ఢిల్లీ మద్యం పాలసీ కేసులో దర్యాప్తు సంస్థలు దాఖలు చేసిన చార్జ్‌షీట్‌లో 50 మందిని నిందితులుగా పేర్కొన్నాయని... అందులో కవిత మాత్రమే మహిళ అని ఆమె తరుఫు సీనియర్ న్యాయవాదులు గతంలో ఢిల్లీ హైకోర్టులో వాదించారు. మహిళలకు కొన్ని ప్రత్యేక వెసులుబాట్లను చట్టాలు కల్పించాయని తెలిపారు. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని కవితకు బెయిల్ ఇవ్వాలన్నారు. ఈ నేపథ్యంలో దర్యాప్తు సంస్థల తీరును ఆమె తరుపు న్యాయవాది తప్పుబట్టారు. కవిత విషయంలో దర్యాప్తు సంస్థలు మొదటి నుంచీ చట్టాలను ఉల్లంఘిస్తూనే ఉన్నాయని.. అరెస్టు సమయంలో కనీస నిబంధనలు పాటించలేదని.. మహిళలకు ప్రత్యేక రక్షణలు ఉన్నాయని వాటి కింద కవితకు బెయిల్ ఇవ్వాలని కవిత తరఫున సీనియర్ న్యాయవాదులు వినిపించిన వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు.

## వరుసగా 11వ సారి ప్రధానిగా మోదీ

ఇక ప్రధాని నరేంద్ర మోదీ వరుసగా 11 సార్లు ఎర్రకోటపై నుంచి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ.. జాతినుద్దేశించి ప్రసంగించిన మూడో ప్రధానిగా చరిత్రలో నిలిచిపోనున్నారు.

ఆ ఇద్దరి తర్వాత మోదీ..

ఇప్పటి వరకు వరుసగా 11 సార్లు ఎర్రకోటపై నుంచి ప్రసంగించిన ప్రధానుల్లో జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ ఉన్నారు. గురువారం జరగనున్న భారత స్వాతంత్ర్య వేడుకలకు దేశ రాజధానిలోని ఎర్రకోట ముస్తాబవుతుంది. ఆ రోజు ప్రధాని నరేంద్ర మోదీ.. ఎర్రకోటపై నుంచి జాతినుద్దేశించి ప్రసంగించనున్నారు. దీంతో వారి సరసన ప్రధానిగా మోదీ చేరనున్నారు. భారత తొలి ప్రధానిగా జవహర్‌లాల్ నెహ్రూ వరుసగా 17 సార్లు ఎర్రకోటపై నుంచి జాతినుద్దేశించి ప్రసంగించారు. అలాగే ఆయన కుమార్తె, ఇందిరాగాంధీ మొత్తం 16 సార్లు ఎర్రకోటపై నుంచి ప్రధానిగా జాతినుద్దేశించి మాట్లాడారు. 1966 జనవరి నుంచి 1977 మార్చి వరకు వరుసగా 11 సార్లు ఆమె ఎర్రకోటపై నుంచి ప్రధానిగా ప్రసంగించారు. అలాగే 1980 జనవరి నుంచి 1984 అక్టోబర్ వరకు ప్రధానిగా మరోమారు అదే ఎర్రకోటపై నుంచి ఆమె జాతినుద్దేశించి ప్రసంగించారు.

ప్రధానిగా మన్మోహన్ సింగ్..

ఇక యూపీఏ హయాంలో ప్రధానిగా మనోహ్మన్ సింగ్ పని చేశారు. ఆయన సైతం వరుసగా 10 సార్లు మాత్రమే ఆగస్ట్ 15వ తేదీన ఎర్రకోటపై నుంచి జాతినుద్దేశించి ప్రసంగించారు. 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం సాధించింది. దీంతో ప్రధానిగా తొలిసారి నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టారు. అదే ఏడాది ఆగస్ట్ 15వ తేదీన ఎర్రకోటపై నుంచి ప్రధానిగా ఆయన జాతినుద్దేశించి తొలిసారిగా ప్రసంగించారు. ఈ ప్రసంగంలోనే స్వచ్ఛ్ భారత్‌తోపాటు జనధన్ యోజన ఖాతాలను ప్రారంభిస్తున్నట్లు ప్రధాని మోదీ కీలక ప్రకటన చేసిన విషయం విధితమే.

సరాసరి 82 నిమిషాలు ప్రసంగం

ప్రతి ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ.. ప్రధాని మోదీ ప్రసంగ పాఠం సరాసరి 82 నిమిషాలుగా ఉంది. 2017లో ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రసంగం పాఠం కేవలం 55 నిమిషాలు మాత్రమే ఉండగా.. 2016లో ఆయన ప్రసంగ పాఠం మొత్తం 94 నిమిషాలుగా ఉంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వేళ.. అంటే 1947లో ప్రధానిగా నెహ్రూ కేవలం 24 నిమిషాలు మాత్రమే మాట్లాడారు. ఇక 1972లో ప్రధాని ఇందిరా గాంధీ 54 నిమిషాలు ప్రసంగించారు.

## కోల్‌కతాలో వైద్యురాలి హత్యాచారం

ట్రైనీ డాక్టర్ హత్యకు గురయ్యారు. శుక్రవారం రాత్రి అర్ధనగ్న స్థితిలో బాధితురాలి మృతదేహం లభ్యమైంది. ఆమెపై లైంగికదాడి జరిగినట్టు నిర్ధారణ అయింది. నిందితుడు సంజయ్‌రాయ్‌ని పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. శుక్రవారం రాత్రి అతడి విరిగిన ఇయర్ ఫోన్ వైద్యురాలి హత్య జరిగిన సెమినార్ రూమ్‌లో దొరికింది. అదే అతడిని పట్టించింది.

ఆ రోజు తెల్లవారు జామున 4 గంటలకు ఎమ్జర్గెన్సీ భవనంలోకి వెళ్తున్నప్పుడు బ్లూటూత్ డివైజ్ అతని మెడలో ఉంది.40 నిముషాల అనంతరం బయటకు వచ్చేటప్పుడు అది అతడి మెడలో లేదు. కొంతసేపు పెనుగులాట తర్వాత డాక్టర్‌ను గొంతు పిసికి చంపినట్టు నిందితుడు అంగీకరించాడని పోలీసులు చెప్పారు. ఆ సమయంలో నిందితుడు మద్యం మత్తులో ఉన్నా దన్నారు. సంజయ్ రాయ్‌కు ఇదివరకే నాలుగుసార్లు పెండ్లిండ్లు అయ్యాయి.

అయితే అతని ప్రవర్తన కారణంగా ముగ్గురు భార్యలు అతడిని వదిలి వెళ్లిపోగా. నాలుగో భార్య గత ఏడాది మరణించింది. సంజయ్ రాయ్ పోలీస్ పౌర వాలంటీర్‌గా పనిచేస్తున్నాడు.

## రాజ్ తరుణ్- లావణ్య కేసులో బిగ్ అప్డేట్.. కీలక వ్యక్తి అరెస్ట్

రాజ్ తరుణ్- లావణ్య కేసులో రోజుకో మలుపు తరిగింది. రోజుకో కొత్త విషయం.. పూటకో ట్విస్ట్‌గా సాగుతున్న ఈ ఎపిసోడ్‌లో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంటోంది. ఈ కేసులో ఎక్కువగా వినిపించిన పేరు మస్తాన్ సాయి. ఇతను డ్రగ్ పెడ్లర్‌గా వ్యవహరిస్తూ.. పోలీసులకు దొరక్కుండా తప్పించుకుని తిరుగుతున్నారు. ఓపై లావణ్య కేసు.. మరోవైపు వరలక్ష్మి టిఫిన్స్ డ్రగ్స్ కేసులో మస్తాన్ పేరు మార్మోగింది. ఈ క్రమంలోనే నిందితుడిని గాలించిన ఏపీ పోలీసులు సోమవారం నాడు గుంటూరు జిల్లాలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పోలీసులు అరెస్ట్ చేశారు.

## బాబా సిద్ధేశ్వరనాథ్ ఆలయంలో తొక్కిసలాట ఏడుగురు మృతి



బీహార్ (**ప్రభాత సూర్యుడు**) : బీహార్‌లోని జెహనాబాద్ జిల్లాలో బాబా సిద్ధేశ్వరనాథ్ ఆలయంలో శ్రావణ సోమవారం సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఏడుగురు భక్తులు, ముగ్గురు మహిళలు సహా, మరణించారు. ఈ ఘటనలో 35 మంది గాయపడ్డారు. సంఘటన తెల్లవారుజామున వనవర్ పహాడ్ ప్రాంతంలో చోటు చేసుకుంది. క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

## సిద్దిపేట జిల్లా సిసిఎస్ ఇన్స్పెక్టర్‌గా కె అంజయ్య

### - సిసిఎస్ నూతన ఇన్స్పెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. అంజయ్య




సిద్దిపేట అర్బన్ (ప్రభాత సూర్యుడు) : సిసిఎస్ నూతన ఇన్స్పెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. అంజయ్య, ఈరోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్., మేడమ్‌ను కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మేడమ్ అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, దొంగతనాల కేసుల చేదనకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై గతంలో దొంగతనాలు చేసిన వ్యక్తులపై వారి యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. జిల్లాలోకి ఎవరైనా కొత్త గ్యాంగులు వచ్చే అవకాశం ఉంటే ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగు ఉన్న ప్రాపర్టీ కేసులను ఛేదించాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు.

## పిఠాపురం ఆర్యవైశ్య భక్త సమాజం అధ్యక్షుడిగా దంగేట

పిఠాపురం, (ప్రభాత సూర్యుడు) : పిఠాపురం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య భక్త సమాజం అధ్యక్షులుగా దంగేటి సత్యనారాయణ (సత్తిపండు) కార్యదర్శిగా కంచర్ల నగేష్ గుప్త, కోశాధికారిగా కర్ణాటకపు తాతాజీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పిఠాపురం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరిగిన సర్వసభ్య సమావేశం అనంతరం నూతన కార్యవర్గ ఎన్నిక సభ్యుల సభ్యుల మధ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులను పిఠాపురం ఆర్యవైశ్య భక్త సమాజం సభ్యులు ఘనంగా సత్కరించారు. తదుపరి కార్యవర్గ సభ్యుల నియామకం నాలుగు రోజుల్లో జరుగుతుందని నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు వాసవి అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య భక్త సమాజం సభ్యులు, వాసవి భక్త సమాజం సభ్యులు పాల్గొన్నారు.

# నాయిబ్రాహ్మణ కార్పొరేషన్‌కు వెయ్యి కోట్లు కేటాయించాలి

## - నాయిబ్రాహ్మణ సేవాసంఘం సిద్దిపేటజిల్లా అధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్



సిద్దిపేట అర్బన్ (ప్రభాత సూర్యుడు) : నాయిబ్రాహ్మణ కార్పేరేషనుకి వేయి కోట్లు కేటాయించాలి త్వరలో జరగబోయే తెలంగాణ కేబినెట్ నిర్ణయంలో నాయిబ్రాహ్మణ కార్పేరేషన్ తీర్మానాన్ని తక్షణమే చేర్చాలి. పదాహారు బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాయిబ్రాహ్మణులను విస్మరించటం దురదృష్టకరమని ఆ సంఘం సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పదేళ్ల పాలనలో నాయి బ్రాహ్మణ సంక్షేమ నిధి 250 కోట్లు చొప్పున రెండు దశల్లో ప్రకటించి దశల వారిగా ఫెడరేష్ను సొసైటీల ద్వార కొందరికి, వ్యక్తిగతంగా యాబైవేల చొప్పున కొందరికి ఇచ్చారని, వందల మంది గ్రామీణ క్షౌరవృత్తి వారికి వృత్తి నైపుణ్య శిక్షణ ఇప్పించారు.

తర్వాత ప్రవేశపెట్టిన బిసి బందు పథకంలో భాగంగా కొంత మందికి లబ్ధి చేకూర్చారు. అయితే ఇప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అదే కోవలో నాయిబ్రాహ్మణులకు పలు సంక్షేమ ఫలాలను అందించాలని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఫెడరేషనును కార్పోరేషనుగా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన మాట విస్మరిస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని యాదనరేందర్ హెచ్చరించారు. ఇప్పటికే గత ఎనిమిది నెలల నుండి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో అనేకమంది శాసనసభ్యులు నాయిబ్రాహ్మణుల సంక్షేమం కోసం ఆలోచన చేయాలని ప్రభుత్వానికి సూచనలిస్తున్న క్యాబినెట్ మంత్రివర్గ సభ్యులకు చీమకుట్టినట్టుగా లేదని తక్షణమే నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి నాయిబ్రాహ్మణుడినే కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించాలని అలాగే ముప్పైమూడు జిల్లాల నుండి నాయిబ్రాహ్మణులను డైరెక్టర్లుగా నియమించి నాయిబ్రాహ్మణుల సంక్షేమానికి వేయి కోట్లు కేటాయించి కార్పొరేషనును సజావుగా సాగేలా చూడాల్సిన బాధ్యత ఎంతైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలకులకు ఉన్నదని సిద్ధిపేట జిల్లా నాయిబ్రాహ్మణ సేవాసంఘం జిల్లా అధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్ డిమాండ్ చేశారు.

# మాదిగల విజయ దండోరాను విజయవంతం చేయాలి

## - మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దర్శనం జంగయ్య



అబ్దుల్లాపూర్ మెట్ (ప్రభాత సూర్యుడు) : ఎస్సీ వర్గీకరణ సాధించి తర్వాత ఢిల్లీ నుంచి మొదటిసారిగా హైదరాబాదులో అడుగుపెడుతున్న సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగకు స్వాగతం పలికేందుకు నేడు 13న హైదరాబాదులో నిర్వహించే విజయ దండోరాను విజయవంతం చేయాలని మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దర్శనం జంగయ్య ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ..గత 30 ఏళ్లుగా దండోరా ఉద్యమం నిర్వహించి మాదిగల చిరకాల స్వప్నమైన ఎస్సీ వర్గీకరణను కృష్ణ మాదిగ సాధించారన్నారు. విజయోత్సవంతో హైదరాబాద్ నగరానికి తరలివస్తున్న వేళ గతంలో మునుపెన్నడు జరగని విధంగా భవిష్యత్తులో మరో 10 ఏళ్లపాటు కూడ ఎవరు చేయలేని విధంగా స్వాగతం పలకాలని మాదిగలను కోరారు. హైదరాబాద్‌కు తరలించే క్రమంలో ప్రతి మాదిగ జర్నలిస్టు కూడా క్రియాశీలక పాత్ర పోషించాల న్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఉన్న మాదిగలు, కుటుంబ సభ్యులతో సహా రాష్ట్ర రాజధానికి తరలిరావాలని కోరారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పాలకులు వెంటనే అమలు చేసేలా మాదిగల భారీ ప్రదర్శన ఉంటుందన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన గిద్దలూరు ఎమ్మెల్యే



గిద్దలూరు, (ప్రభాత సూర్యుడు) : ప్రకాశం జిల్లా, నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఏ ఆర్ దామోదర్ గారిని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పుష్పగుచ్ఛం అందచేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబందించిన పలు అంశాల పై చర్చించారు.


# విద్యార్థులుకు బుక్స్ వితరణ చేసిన ఆళ్ళకుంట

## - ముఖ్యఅతిథిగా ఎ ఎమ్ సి చైర్మన్ భాగం నిరజా ప్రభాకర్ చౌదరి



– కల్లూరు (ప్రభాత సూర్యుడు) : సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలు ఆదివారం సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు వారి ఆలోచన విధానాన్ని స్ఫూర్తి దాయకంగా తీసుకుని తనవంతుగా మట్టా దయానంద్ ముఖ్య అనుచరుడు, మట్టా కుటుంబ విధేయుడు కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యే పేరు మీద కల్లూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం నోట్ బుక్స్,పెన్సిల్, వాటర్ బాటిల్స్ సుమారు 150 మంది పిల్లలకు అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి పాల్గొనివిద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే పిలుపు మేరకు విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసిన ఆళ్ళకుంట నరసింహారావు ను అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఆళ్ళ కుంట చేసే సేవా కార్యక్రమాల్లో తమ వంతు సహకారం ఉం టుందని, ఆళ్ళకుంట నరసింహారావు ని ఆదర్శంగా తీసుకొని యూత్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే రాగమయి దయానంద్ చేసే సేవా కార్యక్రమాల్లో పాల్గొని పేద విద్యార్థులకు అండగా నిలవాలని కోరారు తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చిందని విద్యార్థులభవిష్యత్‌కు బంగారు బాట వేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మండల నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఏనుగు సత్యంబాబు, కె.వి.ఆర్, లక్కినేని రమేష్,వేమిరెడ్డి హానిమిరెడ్డి, మాజీ ఎంపిటిసి దామల రాజు, మట్ట రామకృష్ణ గౌడ్,దయ్యాల కిషోర్ దత్తు,దామాల సురేష్ బాబు,షేక్ బాజీ, ఎస్.కెఉస్మాన్, తూరబ్ అలీ, యాసా శ్రీకాంత్, తాళ్ల వెంకటేశ్వర్లు, బైర్ల కాంతారావు, నోటి కృష్ణారెడ్డి, మూకర విజయరావ్, ఉబ్బన దేవదాసు, ఉబ్బన ఏసుబాబు, మేకల సాంబశివరావు (కాంగ్రెస్ సాంబా), పరిమి భరత్, పట్టణనాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఉచిత శిక్షణ



పిఠాపురం, (ప్రభాత సూర్యుడు) : కాకినాడ జిల్లాలోని పిఠాపురం, గవర్నమెంట్ పాలిటె క్నిక్ కాలేజీ స్కిల్ హుబ్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి సహకారంతో సోమవారం నుండి మూడు రోజులు పాటు, జనరేట్ యువర్ బిజినెస్ (GYB) పై ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తు న్నామని, జిల్లా నైపుణ్యభివృద్ధి సంస్థ అధికారి, డి. హరి శేషు తెలిపారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఇంట ర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా వారి ద్వారా శిక్షణ అమలు చేస్తున్నామని తెలిపారు. వ్యాపార నిర్వ హణ శక్తి సామర్థ్యాలు, ఔత్సాహిక పారిశ్రామికవేతగా ఎదగడానికి కావలసినటువంటి మెలకువలు, వ్యాపా రం చేసుకొనుటకు కావలసినటు వంటి విధి విధానా లు అనే అంశంపై శిక్షణ, వ్యాపార అభివృద్ధిలో మార్కె టింగ్, కొనుగోలు, స్టాక్ నియం త్రణ, ఖాతా పుస్తకాలు నిర్వహణ, వ్యాపార ప్రణాళిక, ఉత్పాదక అంశాలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. శిక్షణలో పాల్గొన్న వారికీ సర్టిఫికెట్ ఇస్తామన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ది అధికారి డి. హరి శేషు, ప్లేస్మెంట్ అధికారి శ్యామ్, కొ ఆర్డినటర్ రేవతి, ఐ ఎల్ ఓ ట్రైనర్స్ తరుణ్ కుమా ర్, సత్యనారాయణ, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపల్ సంధ్య రావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ఎన్నిక

## - అధ్యక్షునిగా ఖమ్మంపాటి మల్లయ్య, కార్యదర్శిగా జానపటిరోజు వేణు ఏకగ్రీవం





కల్లూరు (ప్రభాత సూర్యుడు) : కల్లూరు మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా ఖమ్మంపాటి మల్లేశ్వరరావు, జానపాటి రోజ్ వేణు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో సీనియర్ జర్నలిస్ట్ దాసరి డేవిడ్ రాజు అధ్యక్షతన జర్నలిస్టుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఖమ్మంపాటి మల్లేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇచ్చే సంక్షేమ ఫలాలు కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం ద్వారా జర్నలిస్టులకు ఇచ్చే సంక్షేమ ఫలాలు సాధించేందుకు డివిజన్,జిల్లా నాయకులతో మాట్లాడి అవి అందరికీ అందే విధంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. జర్నలిస్టులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వారికి ఇళ్ళు,ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉన్న ప్పుడే ఏదైనా సాధించవచ్చని ప్రభుత్వం అన్ని విధాలా జర్నలిస్టులను ఆదుకోవాలని కోరారు. అధికారులు,వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు జర్నలిస్టులకు సహకరించాలని కోరారు. నూతన కమిటీ అధ్యక్షులు ఖమ్మంపాటి మల్లేశ్వరరావు (సూర్య), ఉపాధ్యక్షులు పరిగడుపు బాబురావు (జ్యోతి), ప్రధాన కార్యదర్శి జానపాటి రోజ్ వేణు(ప్రజా జ్యోతి),కోశాధికారి కావేటి రాధాకృష్ణమూర్తి(మనమే సాక్ష్యం), సహాయ కార్యదర్శులుగా ఖమ్మంపాటి అప్పారావు(బిబి టీవీ), నల్లగట్ల గురవయ్య(నిజం), ప్రచార కార్యదర్శి సంగెపు రామకృష్ణ(జ్ఞాన తెలంగాణ), కార్యవర్గ సభ్యులుగా ఇస్లావత్ రాంప్రసాద్ (ధ్వని న్యూస్), మేరుగు వీరభద్రరావు(బద్రి) (మెట్రో 6 న్యూస్), తాళ్ళూరి సుమన్ (ప్రభాత సూర్యుడు) సింగిశాల కోటి రత్నం, గౌరవ అధ్యక్షులుగా ఆదూరి ప్రభాకర్ రావు(మనం), గౌరవ సలహాదారులుగా దాసరి డేవిడ్ రాజు(V 5 న్యూస్),లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఆర్యవైశ్య సూరే వంశావళి అధ్యక్షుడు సూరే నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడికి శుభాకాంక్షలు







గిద్దలూరు, (ప్రభాత సూర్యుడు) : ఆర్యవైశ్య సూరే వంశావళి అధ్యక్షడు సూరే నాగేశ్వ రరావు టీమ్ ఆధ్వర్యంలో మన ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య నూతన అధ్యక్షుడు అయినటువంటి మా సన్నిహితుడు కోట హనుమంత రావుకి ఆర్యవైశ్య సూరే వంశావళి అధ్యక్షుడు సూరే నాగేశ్వరారవు టీం తరపున వారికి శుభాకాంక్షలు తెలియజేయడమైనది అదేవిధంగా గిద్దలూరు పట్టణానికి చెందిన వైస్ ప్రెసిడెంట్ అయినటు వంటి బళ్లాని రవికుమార్‌కి జాయింట్ సెక్రెటరీ అయినటువంటి బాదం రవేష్‌కు జిల్లా కమిటీ సభ్యులు జిల్లాలో పదవుల్లో ఉన్నటు వంటి ప్రతి ఒక్కరికి ఆర్యవైశ్య సూరే వంశావళి అధ్యక్షుడు సూరే నాగేశ్వరరావు టీం తరపున వీరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. జిల్లాలో గిద్దలూరు మొత్తం ఆర్యవైశు ్యలకు వైస్ ప్రెసిడెంట్ జాయింట్ సెక్రెటరీ ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షుడు కోట హనుమంతరావు గారికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని గిద్దలూరు ఆర్యవైశ్య సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక అభినందన తెలపడం జరిగినది రాబోయే రోజుల్లో మీరు చేసే సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సూరే వంశావళి టీం తరపున కూడా మీకు మంచి సపోర్ట్ ఇస్తామని కూడా తెలియజేయడం జరుగుతున్నది.


# సర్పంచులకు కార్యదర్శులకు పరిపాలనపై శిక్షణ




రాయవరం, **(ప్రభాత సూర్యుడు) :** గ్రామ సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు రాయవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయములో శిక్షణ ఇచ్చారు. 12.8.2024 నుండి 14.8.2024 వరకు గ్రామపంచాయతీ పరిపాలన పై గౌరవ సర్పంచ్ లకు, గ్రామపంచాయతీ కార్యదర్శులకు (RGSA కార్యాచరణ ప్రణాళిక 2024 – 25 క్రింద) మూడు రోజులపాటు రిఫ్రషన్ శిక్షణ ఏర్పాటు చేశారు. సదరు శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు నౌడు వెంకటరమణ, మండల అధ్యక్షులు అధ్యక్షత వహించి, జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో ప్రారంభించారు. మహాత్మా గాంధీ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొదటిగా స్కూలు విద్యార్థులతో వందేమాతర గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటి రోజు శిక్షణలో భాగంగా గ్రామపంచాయతీ పరిపాలనలో నిర్వర్తించే విధులను పంచాయతీరాజ్ చట్టం గురించి వివరించారు. అదేవిధంగా పంచాయతీ పరిపాలన ముఖ్యమైన కామన్ అడ్మినిస్ట్రేషన్ ప్రొసీజర్‌లో భాగమైన సమావేశాల గురించి గ్రామసభల గురించి తెలిపారు. తదుపరి ప్రజా ఆరోగ్యం పై పంచాయతీ నిర్వహించవలసినటువంటి పాత్ర గురించి, ఘన, వ్యర్థ పదార్థాల నిర్వహణలో గ్రామపంచాయతీల పాత్ర, పంచాయతీ అభివృద్ధి, ప్రణాళికలు వాటి అమలు విధానాన్ని క్షుణ్ణంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్ గా ఎంపీడీవో , అసిస్టెంట్ కో డైరెక్టర్ గా ఇఓఆర్డి వ్యవహరించారు. దీనికి మండల మండల పరిషత్ ఏవో, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రాచర్ల మండలంలోని అన్ని పంచాయతీ కార్యదర్శులకు మరియు సర్పంచ్‌లకు మూడు రోజుల రిఫ్రెషర్ ట్రైనింగ్ కార్యక్రమం

రాచర్ల, **(ప్రభాత సూర్యుడు) :** రాచర్ల మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు సర్పం చ్‌లను మూడు రోజుల రిఫ్రెషర్ సదరు శిక్షణా కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా గౌరవ శ్రీమతి Sk. ఖాసీంభీ యం. పి. పి గారు అలాగే శిక్షణా కార్యక్రమమునకు మరియు కార్యాలయం పరిపాలన అధికారి S. వెంకటరామిరెడ్డి వారు ఆధ్వ ర్యంలో శిక్షణ కార్యక్రమం జరిగినది. మొదటి రోజు శిక్షణా కార్యక్రమంలో భాగంగా మండల విస్తరణాధికారి



ఐ. వెంకటేష్ వారు గ్రామ పంచాయతీలకి సంబంధించిన పలు అంశములపై శిక్షణా ఇవ్వటం జరిగినది. తదుపరి MOT ల ద్వారా శిక్షణా ఇవ్వటం జరిగినది. ఈ శిక్షణా కార్యక్రమంలో అందరూ పంచాయతీ కార్యదర్శిలు మరియు సర్పంచులు హాజరవటం జరిగినది.

# అందరూ ఆనందంగా ఉండాలి

## - ఇదే ఉపనిషత్తుల సారాంశం
## - ధార్మిక ఉపన్యాసకులు నెమ్మాని సీతారామమూర్తి

ఒంగోలు, **(ప్రభాత సూర్యుడు) :** ప్రపంచానికి తాత్విక దిక్సూచిగా భారతీయ ఉపనిషత్ సిద్ధాంతం వేలాది సంవత్సరాల నుండి ఆదరణ పొందుతోందని ధార్మిక ఉపన్యాసకులు నెమ్మాని సీతారామమూర్తి పేర్కొన్నారు. కుర్తాళం వారి సిద్దేశ్వరి పీఠ పాలిత, కేశవ స్వామి పేట లలితాశ్రమం 44 వ వార్షికోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి ఆయన దశ ఉపనిషత్తుల గురించి వివరించారు. ఈశ, కేన,కఠో, తైత్తిరీయ, ఐతరేయ, ముండక, మాండూక్య, ప్రశ్న, చాంధోగ్య, బృహదారణ్యక ఉపనిషత్తుల సారం గురించి తెలిపారు. జ్ఞానం లేని కర్మ, కర్మ తెలియని జ్ఞానం... రెండిటిని సమతుల్యత చేస్తూ ఉపనిషత్తుల ఋషులు.... సర్వ మానవ శ్రేయస్సును ప్రతిపాదించారని చెప్పారు. అసతోమా సద్గమయ, తమ సోమా జ్యోతిర్గమయా మృత్యోర్మా మృతంగయేతి అని చెప్పే బృహదారణ్యక ఉపనిషత్తు చీకటి నుండి వెలుగుకు పయనం కోరిందని వివరించారు. చీకటి అంటే అజ్ఞానం. అజ్ఞానం అంటే కేవలం నేను మాత్రమే ఈ భూ ప్రపంచంలోని అన్నిటికీ అధిపతిని... అనుకుంటూ స్వార్థత్వాన్ని పెంచుకోవడమే అన్నారు. వెలుగు అంటే.. ఈ ప్రపంచం మన అందరిదీ. భూమి, నీరు, గాలి, ఏ ఒక్కరికి చెందినవి కావు. సర్వ జీవులకి వీటి మీద హక్కు ఉంది. వీటిని ఒక్కరే స్వాధీనం చేసుకోవాలి అనే చూడడం వివేకం కాదు అని ఉపనిషత్తులు సూచించాయన్నారు. అందరమూ కలిసి భూమి మీద జీవించాలి. ఒకరికి ఒకరు తోడుగా... సమిష్టి శ్రేయస్సును వాంఛిస్తూ... జీవనం సాగించేలా చేయటమే భారతీయుల వేదాలు చెప్పాయి అన్నారు. వేదాలలో ఉండే సంహితలను మినహాయించి... చివరి భాగాలలో ఉండే అరణ్యకాలు ఉపనిషత్తుల పేరిట జ్ఞానాన్ని అంతిమంగా నిర్దేశించాయన్నారు. ప్రతి ఒక్కరూ తమకు లభించిన దానితో తృప్తిగా ఉంటే... దానినే బ్రహ్మము అని ప్రత్యేకంగా.... ఉపనిషత్తు చెప్పిందన్నారు. మనం దీనికి దూరం కావడం వల్లే సమాజంలో అశాంతి పెరిగి.... తద్వారా సంఘర్షణలకు దారితీస్తున్నాయని వివరించారు. ఆశ్రమ ప్రతినిధి విజ్ఞానానంద సరస్వతి మాతాజీ, సనాతన ధార్మిక సంఘం అధ్యక్షులు స్వయంపాకుల యలమంద కోటేశ్వర శర్మ కార్యక్రమ సంధానకులుగా వ్యవహరించారు. వివిధ ధార్మిక సాహిత్య సంస్థలు ప్రతినిధులు పాల్గొన్నారు.



# బొలెరో వాహనాలు ఢీ... ఇరువురు డ్రైవర్లకు తీవ్ర గాయాలు



రాచర్ల, **(ప్రభాత సూర్యుడు) :** గిద్ద లూరు – బేస్తవారిపేట హైవేలో రెండు బొలెరో వాహ నాలు ఢీకొన్న సంఘటన సోమవారం చోటు చేసు కుంది. రాచర్ల మండలం గుమ్మలపల్లె క్రాస్ రోడ్‌లో రెండు బొలెరో వాహనాలు ఢీకొని డ్రైవర్లకు తీవ్ర గాయా లు అయ్యాయి. వీరిని 108 ద్వారా గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, వివరాలు సేకరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే అశోక్ రెడ్డి లక్ష్యం



గిద్దలూరు, **(ప్రభాత సూర్యుడు) :** పూసలబజారులో మంచినీటి బోరును ప్రారంభించిన ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్. గిద్దలూరు పట్టణ ప్రజల సమస్యల పరిష్కారమే గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తు ముల అశోక్ రెడ్డి లక్ష్యమని వారి సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని కొంగలవీడు రోడ్డు, పూసలబజారులో ప్రజల త్రాగునీటి సమస్య పరిష్కారానికి మంచినీటి బోరును మంజూరు చేయిం చటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి బోరును ప్రారంభించారు. త్రాగునీటి సమస్య పై వెంటనే స్పందించి బోరు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకి స్థానిక మహిళలు, ప్రజలు ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషావలి, నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, స్థానిక కౌన్సిలర్ బిల్లా జయలక్ష్మి, బిల్లా రమేష్, వేములపాటి చంటి, చెన్నయ్య, ముద్దార్స్ శ్రీనివాసులు, షేక్ అహమ్మద్ బాషా, ప్రసాద్, చక్రీ మరియు స్థానిక మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

# బాధితులకు తక్షణమే మేలు జరిగేలా అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్




బాపట్ల, **(ప్రభాత సూర్యుడు) :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి అర్జీదారులు పాల్గొన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాల ద్వారా కలెక్టర్ కు విన్నవించారు. మొత్తంగా 155 అర్జీలు నమోదయ్యాయి. తన పరిధిలోని వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు. మిగిలినవి పరిశీలన, విచారణ చేయాలంటూ సంబంధిత అధికారులకు పురమా యించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.రెవెన్యూ సదస్సులు ఈనెల 15 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు జిల్లాలో విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదవుతున్న అర్జీలలో 60 శాతం రెవిన్యూకి సంబంధించిన సమస్యలే ఉండడంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. 277 రెవెన్యూ గ్రామాలలో 45 రోజులపాటు ఈ సదస్సులు జరుగుతాయన్నారు. రెవిన్యూ సదస్సుల నిర్వహణపై ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులుగా గతంలో నియమితులైన జిల్లా అధికారులే సదస్సుల నిర్వహణ కొరకు ఆయా మండలాలకు ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తారని చెప్పారు. రెవెన్యూ దస్త్రాలు, రెవిన్యూ గ్రామ మ్యాప్ లు ప్రజలకు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాలను అధికారులు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. తహసిల్దార్, ఎంపీడీవో, అటవీశాఖ, సర్వే ల్యాండ్స్ రికార్డుల, దేవాదాయ శాఖ అధికారులతో మండల స్థాయి బృందాలను నియమించాలన్నారు. రెవెన్యూ శాఖ నుంచి ఒకరు బాధ్యులుగా వ్యవహరించాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు జారీచేసిన పట్టాదారు పాసు పుస్తకాలను తిరిగి తీసుకోవా లన్నారు. వాటి స్థానాల్లో ప్రభుత్వ చిహ్నంతో ముద్రించిన నూతన పుస్తకాలను వారికి పంపిణీ చేయాలని ఆయన ఆదేశించారు. బాపట్ల జిల్లాలో సదస్సుల నిర్వహణపై పరిశీలకునిగా సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమిస్తారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో వాట్సాప్ లో ప్రత్యేక గ్రూప్ అధికారుల కొరకు ఏర్పాటు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో జరిగే ఈ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్ని అభినందిస్తున్న స్కూల్ చైర్మన్ పైన ఏడుకొండల రెడ్డి



చెరుకుపల్లి, **(ప్రభాత సూర్యుడు) :** గుంటూరు జిల్లాలో రాష్ట్రస్థాయి శిలంబం కర్ర సాము పోటీలను సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో చెరుకుపల్లి మండలం పొన్నపల్లి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 14వ రాష్ట్రస్థాయి సిలాంబం పోటీలలో విజయం సాధిం చి జాతీయ స్థాయికి అండర్ 11 అండర్ 14 విభాగాలలో అర్హత సాధిం చారు. డి వేదాన్స్ చౌదరి, ఎం తేజన్ రెడ్డి, వై చేతన్, వై రాఘవ్, డి షణ్ముఖ వంశి, యం మోక్షనాద్, జాతీయ స్థాయికి ఎ ం ఎ ి ె డ్ న ట ్ల తెలిపారు. అంతేకాకుండా సెప్టెంబర్‌లో గోవాలో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. తమ పాఠశాలకు ఇంత మంచి పేరు తీసుకొచ్చిన విద్యార్థులను కరస్పాండెంట్ స్కూల్ చైర్మన్ పయనం ఏడుకొండల రెడ్డి, వైస్ చైర్మన్ పయనం గణేష్ రెడ్డి, సెక్రటరీ పయనం సాయి రంగారెడ్డి,పిడి నాంచారయ్య, మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215